# ఎంజీఐటీలో జాతీయ సదస్సు

**నార్సింగి, న్యూస్‌టుడే:** గండిపేట ఎంజీఐటీ కళాశాల మెటలార్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెటల్స్, ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజినీరింగ్ సంస్థల సారధ్యంలో 'అడ్వాన్స్ ఇన్ మెటలార్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్' అనే అంశంపై బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎంఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ జి.డి.జానకిరాం ముఖ్యఅతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకలన యంత్రాల తయారీ(అడిట్యూవ్ మ్యానుఫ్యాక్షరింగ్ టెక్నాలజీ) ప్రాముఖ్యతను వివరించారు. ప్రిన్సిపల్ ప్రొ.జయశంకర్, హెచ్‌సీయూ ప్రొ.భానుశంకర్ రావు, కళాశాల మెటలార్జికల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి డాక్టర్. రామాంజనేయులు, కన్వీనర్ డా.శాంతి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.డి.జానకిరాం